

రవీంద్రభారతిలో నిర్వహించిన ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్న రచయితలు




ఇష్టాగోష్ఠి కార్యక్రమానికి ర్యాలీగా వస్తున్న రచయితలు

'ముల్కనూరు' కథను వెలికితీస్తే.. 'నమస్తే తెలంగాణ' ప్రపంచానికి పరిచయం చేసింది

రవీంద్రభారతిలో జరిగిన ఇష్టాగోష్ఠిలో రచయితల మనోగతం

తెలుగు విశ్వవిద్యాలయంలో

జాతీయ స్థాయి కథల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

# అమూల్యమైన కథలు.. అందివచ్చిన పురస్కారాలు

సిటీబ్యూరో, జూలై 9 ( నమస్తే తెలంగాణ ): ఆలోచనలకు పదును పెట్టారు. సమ సమాజాన్ని మేల్కొలిపే, ఆలోచింప చేసే కథలు అందించారు. ఒక్కో కథకు ఒక్కో చరిత్ర.. చదివినకొద్దీ.. ఇంకా చదవాలనిపించే ఉత్సాహం. ఒకటి కాదు.. రెండు కాదు.. వేలాదిగా కథలు వచ్చి చేరాయి.. తెరిచి చూస్తే. మనస్సు పులకరించేలా.. రోమాలు నిక్కబొడుచుకొని చదివేలా.. గడిచిన రోజులు గుర్తుకు తెచ్చాయి. ఇందంతా 'నమస్తే తెలంగాణ-ముల్కనూరు' ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీలకు వచ్చిన స్పందన. నాటు నాటు కథలకు.. దీటైన పురస్కారాలను రవీంద్రభారతి వేదికగా రచయితలు అందుకున్నారు. 'నమస్తే తెలంగాణ-ముల్కనూరు' ప్రజా గ్రంథాలయం సంయుక్తాధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ జాయింట్ ఇన్‌స్పెక్టర్ జనరల్, ప్రజా గ్రంథాలయం ముఖ్య సలహాదారు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఇష్టాగోష్ఠి కార్యక్రమానికి రచయితలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కథల ప్రాధాన్యతను, అవసరాన్ని వారంతా పంచుకున్నారు. సమాజాన్ని మేల్కొల్పే కథలను అందించే అదృష్టాన్ని కల్పించిన 'నమస్తే తెలంగాణ-ముల్కనూరు' గ్రంథాలయానికి అభినందనలు తెలిపారు. తమ ప్రతిభను ముల్కనూరు గ్రంథాలయం వెలికితీస్తే.. ప్రపంచానికి పరిచయం చేసింది 'నమస్తే తెలంగాణ' దినపత్రిక అని రచయితలు జై కొట్టారు. బహుమతులు గెలుచుకున్న రచయితలంతా వారి వారి కథల ఆత్మను ఆవిష్కరించారు. కథలో ఉన్న లోటుపాట్లపై సైతం చర్చించారు. భవిష్యత్తు తరాలకు చరిత్రను బోధించేల ఈ కథలు సాక్ష్యాలుగా నిలుస్తాయని చెప్పారు. వారంతా 'నమస్తే తెలంగాణ'తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## రేపటి తరానికి గైడ్‌లాగా..



ఇబ్లీస్ కథ రాయడం నా అదృష్టంగా భావిస్తున్నా. నేను రాసిన కథకు ప్రథమ బహుమతి రావడం సంతోషంగా ఉంది. ముల్కనూరు గ్రంథాలయం, నమస్తే తెలంగాణకు రుణపడి ఉంటా. రచయితలను ప్రోత్సహించే కార్యక్రమం తీసుకోవడం గొప్ప విషయం. ప్రతి ఒక్క కథకు సముచిత స్థానం కల్పించడంతో పాటు బహుమతులు అందించి సన్మానించడంతో అనేక రచయితలు గౌరవంగా భావిస్తున్నారు. నేను రాసిన ఇబ్లీస్ అంటే సైతాన్. ఖురాన్, భగవద్గీత బోధించేవి ఒకటైతే.. వాటి పేరు చెప్పి పాటించేవి మరొక్కటి. అందుకే సమాజంలో విద్వేషాలు రగులుతున్నాయి. అందరూ ఒక్కటే అని చెప్పడమే నా కథకు ఆత్మ. తెలంగాణ ప్రభుత్వం రచయితలకు గొప్ప గౌరవం అందించేలా కార్యక్రమాలు తీసుకోవడం రచయితల అదృష్టంగా భావిస్తున్నాను.

*- హుమాయూన్ సంఘీర్ (మొదటి బహుమతి విజేత)*

## అడవిపువ్వుకు అపూర్వ స్పందన



నేను రాసిన అడవి పువ్వు కథకు బహుమతి రావడం సంతోషంగా ఉంది. గతంలో సాహిత్య లోకంలో జరుగుతున్న రాజకీయాలు చూసి కథలు రాయాలనే ఆసక్తి తగ్గింది. కానీ తెలంగాణ ప్రభుత్వం రచయితలను గుర్తించి గౌరవించుకునే సంప్రదాయం చూస్తే మళ్లీ నాకు కథలు రాయాలనే ఆసక్తి కలిగింది. ఆదివాసీలపై అడవిపువ్వు అనే కథకు అపూర్వ స్పందన వచ్చింది. అక్కడి వైద్యులు, పోలీసులు నాకు ఫోన్ చేసి అభినందించారు. నా ఫ్రెండ్స్ అందరికీ తెలుగు రాదు. కానీ నాకు ఈ బహుమతి వచ్చిన విషయం తెలుసుకుని వారంతా తెలుగు నేర్చుకోవాలని.. కథలు రాస్తామని ఉత్సాహం చూపిస్తున్నారు. నాకు చాలా సంతోషం అనిపించింది. ముల్కనూరు, నమస్తే తెలంగాణకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మంచి కథలను గుర్తించి వాటికి గౌరవం ఇవ్వడం అనేది గొప్ప విషయం.

*- కిరణ్ విభావరి, (ద్వితీయ బహుమతి విజేత)*

## కథలు రాయాలనుకునే వారికి వేదిక



వలస కలలు కథకు బహుమతి రావడం సంతోషంగా ఉంది. తెలుగు మాట్లాడటానికే తక్కువగా భావిస్తున్న పరిస్థితుల మధ్య ఆ భాషను పరిరక్షించుకోవడంతో పాటు తెలుగును ప్రతి ఒక్కరూ స్వాగతించేలా కృషి చేయాల్సి ఉంది. ఆ బాధ్యత 'నమస్తే తెలంగాణ-ముల్కనూరు' గ్రంథాలయం తీసుకుంది. అందుకే కథల పోటీలు నిర్వహించి మంచి కథలను గుర్తించి రేపటి తరానికి ఉపయోగపడేలా కథలను ప్రచురిస్తున్నది. వీరు చేస్తున్న కృషి కొత్తగా కథలు రాయాలనుకునే వారికి ఓ వేదిక అవుతుంది. మా అమ్మకు పుస్తకాలు చదివే అలవాటు ఉండేది. అందుకే నాకు చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదవడం అలవాటైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన పరిస్థితులపైనా కథలు రాశాను. జార్ఖండ్‌లో ఉద్యోగం చేస్తున్నప్పుడు అక్కడి విద్యార్థులకు తెలుగు ట్యూషన్ కూడా చెప్పాను.

*- అత్రివత్రి ధర్మశాంతి ప్రభాకర్ రావు, రిటైర్డ్ జనరల్ మేనేజర్(ఎంఈసీఓఎన్) ( తృతీయ బహుమతి విజేత)*

## వందేళ్ల చరిత్ర కనిపిస్తుంది



నేను రాసిన 'ఏలి ఏలి లామా సబక్తానీ' కథకు బహుమతి రావడం సంతోషంగా ఉంది. పంజరంలో ఉండే పక్షి కూడా పాడుతుంది అనేది నా కథకు ఆత్మ. ముల్కనూరు గ్రంథాలయ కథలు చూస్తే వందేళ్ల చరిత్ర కనిపిస్తుంది. ఉద్యమాలు, అసమానతలు, మానవీయకోణం, బలహీనతలపై అనేక విభిన్న రకాల కథలు ఉన్నాయి. నడుస్తున్న చరిత్రను రికార్డు చేస్తుంది. ముల్కనూరు, నమస్తే తెలంగాణకు రుణపడి ఉంటా. వాళ్లు ఇలాంటి కార్యక్రమంతో రచయితలకు ప్రోత్సాహం అందిస్తున్నారు.

*- సుగుణారావు(తృతీయ బహుమతి విజేత)*

## సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపు



నేను ఇసప్పురుగు అనే కథ రాశాను. ఆ కథకు బహుమతి రావడం సంతోషంగా ఉంది. సమాజాన్ని మేల్కొల్పడంలో కథలు అధిక ప్రభావం చూపుతాయి. సంఘటనలు, సంభాషణల ద్వారా కథలు ఆకట్టుకుంటాయి. నమస్తే తెలంగాణ, ముల్కనూరు గ్రంథాలయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గత పరిస్థితులు సాహిత్యాన్ని మరిచిపోయేలా చేశాయి. ఇక సాహిత్యం కనుమరుగయ్యే దుస్థితిలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపునిచ్చి గౌరవించింది. రేపటి తరానికి ఈ ముల్కనూరు గుర్తించిన కథలు ఒక గైడ్‌లా ఉపయోగపడుతాయని ఆశిస్తున్నా.

*- డా.మద్దెర్ల రమేశ్, టీచర్. (ద్వితీయ బహుమతి విజేత)*

## నా కథ నాకే పోటీ



నా రచనను వెలికితీసింది ముల్కనూరు గ్రంథాలయం అయితే.. నన్ను ప్రపంచానికి పరిచయం చేసింది 'నమస్తే తెలంగాణ'. వీటికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటా. కొత్తకొత్త అంశాలపై కథలు రాయడంలో వీరి ప్రోత్సాహం మరువలేనిది. ఈ పోటీలు నిర్వహించడం వల్ల మాకు మా ప్రతిభను మెరుగుపరుచుకునే అదృష్టం దక్కుతుంది. మాకు ఇదొక గుర్తింపులా భావిస్తున్నా. నేను మొదటగా రాసిన కథ చీకటి వెలుగులు -2020లో ఎంపికైంది. అనంతరం నా కథను నేనే చాలెంజ్‌గా తీసుకొని మరో కథ రాశాను. దానికి ప్రథమ బహుమతి వచ్చింది. ఇప్పుడు నేను రాసిన ముసురు అనే కథకు మళ్లీ బహుమతి రావడం గొప్పగా ఉంది. విజేతలతో సంబంధం లేకుండా రచయితలతో ఇష్టాగోష్ఠి నిర్వహించి ప్రతీ రచయితను సమానంగా గౌరవిస్తారు. అది గొప్ప విషయం.

*- స్ఫూర్తి కందివనం (తృతీయ బహుమతి విజేత)*

## గొప్పగా భావిస్తున్నా..



వేగుచుక్క అనే కథకు నాకు రూ.5వేల బహుమతి రావడం సంతోషంగా ఉంది. అసలు నా కథను గుర్తించడమే గొప్పగా భావిస్తున్నాను. మా అన్నయ్య ప్రోత్సాహంతో నాకు కథలు రాయడం అలవాటైంది. మొదటి సారి రాసిన అమ్మ అంతే అనే కథ సెలక్ట్ కాలేదు. అయినా నేను బాధపడలేదు. దానిని పోటీగా తీసుకొని మళ్లీ వేగుచుక్క అనే కథ రాశాను. దీనికి గుర్తింపు రావడం సంతోషంగా ఉంది. మాలాంటి రచయితలను గుర్తించి సత్కరిస్తున్న 'నమస్తే తెలంగాణ, ముల్కనూరు' గ్రంథాలయానికి రుణపడి ఉంటా.

*- జాస్తి రమాదేవి, రచయిత*

# ముల్కనూరు రచయితలకు నమస్తే

### జాతీయ స్థాయి కథల పోటీలకు విశేష స్పందన

### 70మంది రచయితలకు బహుమతులు ప్రదానం

### మొదటి బహుమతి 'ఇబ్లీస్'కు రూ.50వేలు అందజేత

ముల్కనూరు సాహితీ పీఠం, ముల్కనూరు, హనుమకొండ జిల్లా

సిటీబ్యూరో, జూలై 9 (నమస్తే తెలంగాణ ) : 'ముల్కనూరు ప్రజా గ్రంథాలయం, నమస్తే తెలంగాణ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో జాతీయస్థాయి కథల పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. మొత్తం 70మంది రచయితలను ఘనంగా సత్కరించారు. అందులో మొదటి బహుమతి ఒకరికి రూ.50వేలు, ద్వితీయ బహుమతులు ఇద్దరికి రూ.25వేలు, రూ.10వేల చొప్పున తృతీయ బహుమతులు-3, రూ.5వేల బహుమతులు-6, రూ.3వేల బహుమతులు-16, రూ.2వేల బహుమతులు-26 కాగా, ప్రత్యేక బహుమతులు-10, విశిష్ట కథకుల గుర్తింపు-6 బహుమతులు ఉన్నాయి.




కిరణ్ విభావరికి ద్వితీయ బహుమతి అందజేస్తున్న తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్‌రావు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ హైదరాబాద్ జాయింట్ ఇన్‌స్పెక్టర్ వేముల శ్రీనివాసులు, హన్మకొండ జడ్పీ వైస్ చైర్మన్ సుధీర్‌కుమార్, క్రెడాయ్ చైర్మన్ రామకృష్ణారావు, ముల్కనూరు సర్పంచ్ మాడుగుల కొమురయ్య, జడ్పీటీసీ వంగ రవి, డీసీపీలు గిరిధర్, శశిధర్, నమస్తే తెలంగాణ దినపత్రిక ఫీచర్స్ ఎడిటర్ కరణం జనార్ధన్, సినీ డైరెక్టర్ వేణు, రచయితలు, సాహిత్యాభిమానులు

## నమస్తే తెలంగాణ -ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథల పోటీ-2022 విజేతలు వీరే..

| బహుమతి | కథ | విజేత |
|---|---|---|
| మొదటి బహుమతి (రూ.50వేలు) | ఇబ్లీస్ | హుమాయూన్ సంఘీర్ |
| ద్వితీయ బహుమతులు (రూ.25వేలు) | అడవిపువ్వు | కిరణ్ విభావరి |
| | ఇసప్పురుగు | డా. మద్దెర్ల రమేశ్ |
| తృతీయ బహుమతులు (రూ.10వేలు) | వలస కలలు | అత్రిపత్రి ధర్మశాంతి ప్రభాకర్‌రావు |
| | ముసురు | స్ఫూర్తి కందివనం |
| | ఏలిఏలి లామా సబక్తానీ | సుగుణారావు |
| రూ.5 వేల బహుమతులు | సంకెళ్లు | సలీం |
| | కట్రాల్లు | జనపాల శంకరయ్య |
| | మరో ప్రేమకావ్యం | సయ్యద్ గఫార్ |
| | బతుకును అమ్ముడు.. సావును కొనుడు | రవితేజ సిరిపురం |
| | నిశ్శబ్దగీతం | పొత్తూరు రాజేంద్రప్రసాద్ వర్మ |
| | నీలాగే నేను | కేవీఎస్.వర్మ |
| రూ.3వేల బహుమతులు | పితరులు | అయోధ్యారెడ్డి |
| | శివోహం | శైలజా మిత్ర |
| | వేగుచుక్క | జాస్తి రమాదేవి |
| | మెహర్ | నెల్లుట్ల రమాదేవి |
| | మళ్లీ రెక్కలొచ్చిన పక్షులు | దుద్దుంపూడి అనసూయదేవి |
| | మెడతలుగు | వెంకటరెడ్డి |
| | గుండెచాటు జ్ఞాపకం | ఎస్.వి.కృష్ణ |
| | ప్రయాణం | సత్యాజీ |
| | డెచ్చా | కేవీ.నరేందర్ |
| | జీవన సాఫల్యత | గాజోజు నాగభూషణం |
| | శిథిల సంధ్యలో చిరుదీపం | గంగుల నర్సింహారెడ్డి |
| | లక్కీసిటీ పార్లర్ | మహ్మద్ అబ్దుల్లా |
| | తెలంగాణం | మత్తి భానుమూర్తి |
| | కల్లోలిత | జొన్న విత్తుల శ్రీరామమూర్తి |
| | భూమిని వీడని పాదాలు | బీవీ.రమణమూర్తి |
| | కొత్తమోకు | కూతురు రాంరెడ్డి |
| రూ.2వేల బహుమతి కథలు | బుడబుక్క | వేముగంటి శుక్తిమతి |
| | చేదుపాట | చంద్రశేఖర్ ఆజాద్ |
| | కంచె | టి.శ్రీదేవి |
| | ఆలంబన | ఎస్‌వీకే. సంహిత నాయుడు |
| | అబ్బాజాన్ | శరత్ చంద్ర |
| | రథయాత్ర | వడాలి రాధాకృష్ణ |
| | ఒకరికి ఒకరు | సింగీతం ఘటికాచలరావు |
| | సంకల్పం | కే.రాజేశ్వరి |
| | చూపు తగ్గిన మనిషి | రాయపాటి హైమావతి |
| | కెరటం | కడెం లక్ష్మి ప్రశాంతి |
| | ఘటన | తులసి బాలకృష్ణ |
| | పొట్టి గుట్టలు | ఆర్.సి.కృష్ణస్వామిరాజు |
| | కోర్టు నోటీస్ | ఎల్.శాంతి |
| | ఫెసిలైడ్ | ఎనుగంటి వేణుగోపాల్ |
| | బొందలగడ్డ | చింతకింది శివశంకర్ |
| | గండికోట పతనం | తెన్నేటి శ్యామకృష్ణ |
| | చదువు | డా.దిలావర్ |
| | కరుణించిన మరణం | పురిమళ్ల సునంద |
| | మట్టి వాసన | సౌందర్య తేజ కోర |
| | బతుకు జీవుడా | టీఎస్ఏ.కృష్ణమూర్తి |
| | తూర్పు సింధూరాలు | మణి వడ్లమాని |
| | పైచేయి | సింహ ప్రసాద్ |
| | డప్పుల దరువు | సాయి ప్రియ భట్టు |
| | గునుగుపువ్వు | ఎం.రామకృష్ణ |
| | బ్లైండ్‌ఫోల్డ్ | కొల్లూరి ప్రసాదరావు వ్రాలు |
| | అంతిమ కాలుష్యయాత్ర | గోవర్దన్ రెడ్డి |
| ప్రత్యేక బహుమతులు | అతడి నుంచి ఆమె దాక | వేణు మరీదు |
| | కాటుక పూల బతుకమ్మ | చందు తులసి |
| | గెట్‌వెల్‌సూన్ | త్రివిక్రమ్ |
| | బుచ్చయ్య బతుకు మర్మం | పసులూరి రవీందర్ |
| | బహురూపులది | మొగలి అనిల్‌కుమార్ రెడ్డి |
| | పిల్లి | దృడం పవన్‌కుమార్ |
| | అరికతలు | హెరిగినేని హనుమంతరావు |
| | పిండ ప్రదానం | తిరుమలశ్రీ |
| | అతిథులు | కామరాజుగడ్డ వాసవదత్త రమణ |
| | పానం తీసిన పైసలు | రంగన సుదర్శనం |
| విశిష్ట కథకుల గుర్తింపు | గాదెల పండుగ | శిరంశెట్టి కాంతారావు |
| | ప్రసవం ఓ ప్రణవం | డా.శ్రీదేవి శ్రీకాంత్ |
| | చిత్తరువుల చిత్రాలు | టి.సంపత్ కుమార్ |
| | నైతికా నైతికం | ఉమామహేశ్ ఆచాళ్ల |
| | మహా ప్రస్థానం | రావుల పుల్లాచారి |
| | మూడు స్తంభాలాట | బి.నర్సన్ |



జనపాల శంకరయ్య (రూ.5 వేల బహుమతి)



సయ్యద్ గఫార్ (రూ.5 వేల బహుమతి)



రవితేజ సిరిపురం (రూ.5 వేల బహుమతి)



పొత్తూరు రాజేంద్రప్రసాద్ వర్మ (రూ.5 వేల బహుమతి)



రంగన సుదర్శనం (ప్రత్యేక బహుమతి)